


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 29 నవంబర్ 2025 పేజీలు 06




▶ జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది ▶ మొదటి విడతలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు ▶ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస సౌకర్యాలు కల్పించాలి ▶ దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలి ▶ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

## నిర్ణీత గడువులోగా వచ్చిన నామినేషన్లు మాత్రమే స్వీకరించాలి

**దండెపల్లి , సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు సమర్పించే నామినేషన్లను నిర్ణీత గడువులోగా మాత్రమే స్వీకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ, ముత్యంపేట, రెబ్బెనపల్లి, చెల్కగూడ గ్రామాలకు కొర్విచెల్మ గ్రామపంచాయతీ, నెల్కివెంకటాపూర్, వందూర్ గూడ, చింతపల్లి, తానిమడుగు గ్రామాలకు నెల్కివెంకటాపూర్ గ్రామపంచాయతీ, ద్వారక, కొండాపూర్, ధర్మారావుపేట గ్రామాలకు ద్వారక గ్రామపంచాయతీ, మ్యాదరిపేట, మామిడిపల్లి, కొత్త మామిడిపల్లి గ్రామాలకు మ్యాదరిపేట గ్రామపంచాయతీ, దండేపల్లి, కర్ణపేట, నర్సాపూర్ గ్రామాలకు దండేపల్లి గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ( మిగితా...2లో )

## నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా అదనపు



కలెక్టర్ (రెవెన్యూ) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కెరమెరి, జైనూరు,సిర్పూర్(యు),లింగాపూర్ మండలాలను సందర్శించి,సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. (మిగితా..2లో )

## నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**



రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్‌లతో కలిసి 2వ విడత, 3వ విడత రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్,నామినేషన్,నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ,ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం మొదటి విడత నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని,నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. ( మిగితా...2లో )

## నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి



**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఇచ్చోడ, సూర్య మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్, సిరికొండ గ్రామపంచాయతీ, ఇంద్రవెల్లి మండలం ముత్నూర్, ఉట్నూర్ మండలం పులిమడుగు గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, అవసరమైన పత్రాలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులతో మాట్లాడిన కలెక్టర్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని, అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు. ( మిగితా..2లో )

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అబ్జర్వర్ శ్రీనివాస్

**వాంకిడి,సూర్య మేజర్ న్యూస్ :** కొమరంభీం జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల అబ్జర్వర్ శ్రీనివాస్,డిఎల్‌పిఓ. ఉమర్ హుస్సేన్ వాంకిడి గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని, బెండార నామినేషన్ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు, ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు, భద్రత సదుపాయాలు పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. అనంతరం వాంకిడి మండలములో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి. చెక్ పోస్ట్ కేంద్రాన్ని సందర్శించారు. వీరి వెంట ఎంపిఓ. జావీద్, సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెరమెరి మండలం కేస్లాగూడ, లింగాపూర్ మండలం కుంచవెల్లి గ్రామపంచాయతీలను సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిర్మాణాన్ని నిర్ణీత కాలంలో చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
శనివారం 29 నవంబర్ 2025

# నిర్ణీత గడువులోగా వచ్చిన నామినేషన్లు మాత్రమే స్వీకరించాలి

**- జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది - మొదటి విడతలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు - కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస సౌకర్యాలు కల్పించాలి - దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి...



ప్రసాద్ లతో కలిసి సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 29వ తేదీన సాయంత్రం 5 గంటల లోగా నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో రద్దీ లేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడతలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించకూడదని,నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో కొనసాగుతున్న షెడ్యూల్డ్ తెగల బాలుర సంక్షేమ వసతిగృహం నిర్మాణ పనులను సందర్శించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో రైతుల వివరాలు, ధాన్యం



వివరాలను సేకరించి ట్యాబ్ లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి
### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దీపక్ తివారి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ పత్రాల ధృవీకరణ, అభ్యర్థుల వివరాల నమోదు, అవసరమైన రికార్డుల నిర్వహణ అంశాలను పకడ్బందీగా నిర్వహించాలని, అభ్యర్థులు, ప్రతినిధులు, ప్రజల రాకపోకలు సజావుగా ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద అనవసర గుంపులు, ప్రచారాలు, పోస్టర్లు, బ్యానర్లు లేకుండా చూడాలని, పోలీస్ శాఖతో కలిసి సమన్వయం చేసుకుంటూ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ సమయంలో ఏ విధమైన చట్టవిరుద్ధ చర్యలు, అడ్డంకులు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతల విషయంలో సున్నితమైన గ్రామాలు/వార్డులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ప్రతి దశను అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా వచ్చిన దరఖాస్తులను మాత్రమే స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి
### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మొదటి పేజీ తరువాయి...

ఇందుకు సంబంధించిన రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ఎన్నికల నేపథ్యంలో ఉట్నూర్ ఎక్స్ రోడ్ వద్ద విధులు నిర్వహిస్తున్న స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ అధికారులను ఐటిడిఏ ఉట్నూర్ పీవో యువరాజ్ మర్మాట్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు



చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలలో తహసిల్దార్లు రమేష్, తుకారాం, ప్రవీణ్ కుమార్, ఎంపీడీవోలు నరేష్, రాయిస్ ఉల్లా, జీవన్ రెడ్డి, రామ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, రిటర్నింగ్ అధికారులు, ఎస్ ఎస్ టీ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు శాస్త్రవేత్తలలోనే ఉంది
### - చంద్రయ్య అదనపు కలెక్టర్

**నస్పూర్, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు అని, దేశ భవిష్యత్తు శాస్త్రవేత్తల చేతులలోనే ఉంది అని చంద్రయ్య అదనపు జిల్లా కలెక్టర్ అన్నారు. నస్పూర్ పట్టణంలోని ఆక్స్ఫర్డ్ హై స్కూల్ లో గత మూడు రోజులుగా జరిగిన ఇన్స్పైర్ బాలవిజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల ఆవిష్కరణలు, పిల్లల భవిష్యత్తును, టాలెంటును బయటకు తీయడం సైన్స్ ఫైర్ లాంటి కార్యక్రమంలోని జరుగుతుందని అన్నారు. ఇప్పుడు దేశ భవిష్యత్తు. పిల్లల చేతిలో ఉంటుందని అన్నారు. ప్రభుత్వాలు సైన్స్ కి ప్రాముఖ్యత ఇస్తున్నాయని, అనేక రకాల సదుపాయాలు కల్పిస్తున్నాయని అన్నారు. అనంతరం డీఈవో యాదయ్య మాట్లాడుతూ, గతం కంటే ఈ సంవత్సరం కార్యక్రమాన్ని గొప్పగా జరుపుకున్నామని అన్నారు. మన జిల్లా విద్యార్థులు, రాష్ట్రస్థాయి నుండి, జాతీయ స్థాయి కూడా అర్హత సాధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు అద్భుత ప్రదర్శనలు చేశారని అన్నారు. ఇన్స్పైర్ కు వివిధ విభాగాలలో రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ కు ఎంపిక అయిన 11 మంది విద్యార్థులకు బాల విజ్ఞానిక ప్రదర్శనలో గెలిచిన వారికి బహుమతులు ప్రశంసా పత్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్, నస్పూర్ ఎంఈఓ పద్మజ, ఎస్ ఓ విజయలక్ష్మి, ట్రస్మ నాయకులు మల్లెత్తుల రాజేంద్రపాణి, రామకృష్ణారెడ్డి, ఉపేందర్ , దేవన్న సిద్దయ్య , మైదం రామకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి
### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఎస్సై

**జన్నారం, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం లో ఉన్న 29 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచ్, వార్డు సభ్యులు నామినేషన్ లు స్వీకరించడానికి ఏర్పాటుచేసిన 8 సెంటర్లలో రెండవ రోజైనా శుక్రవారం స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష సందర్శించారు. పొనకల్, ఇంధన్ పల్లి, తపాలపూర్, బాదంపల్లి, మురిమడుగు, కవ్వాల్, కిష్టాపూర్, చింతగూడ గ్రామాలలో గల నామినేషన్ కేంద్రాలలో సందర్శించి, నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చిన వారిని క్యూ పద్ధతిలో వెళ్లాలని ఎస్ఐ అనూష పేర్కొన్నారు. నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థితో పాటు మరో ఇద్దరు మాత్రమే సెంటర్లోకి అనుమతించడం జరుగుతుందని, మిగతావారు బయట ఉండాలన్నారు.




## బెల్లంపల్లి, మందమర్రి మధ్య మూడవ రైల్వే పనులు పరిశీలించిన చీఫ్ ఇంజనీర్ మోతిలాల్ భూక్య
### - 2026 ఫిబ్రవరి లోగా పనులు పూర్తి. - పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సిఈ ఆదేశం

**బెల్లంపల్లి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, మందమర్రి రైల్వే స్టేషన్ల మధ్య నూతనంగా నిర్మిస్తున్న మూడో రైల్వే లైన్ పనులను దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఇంజనీర్ మోతిలాల్ భూక్య, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ భార్గవ్ కృష్ణ సజ్జతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలోగా బెల్లంపల్లి, మందమర్రి రైల్వే స్టేషన్ల మధ్య మూడో రైల్వే లైన్ పనులు పూర్తయ్యే అవకాశాలున్నాయని సీఈ తెలిపారు. బెల్లంపల్లి యార్డు నుంచి మందమర్రి యాడ్ వరకు నూతనంగా నిర్మిస్తున్న రైల్వే లైన్ పనులను కూడా ఆయన పరిశీలించారు. మందమర్రి రైల్వే యార్డ్ లో మూడో లైన్ కమీషనింగ్ ఫిబ్రవరి 23 నుండి ప్రారంభమవుతుందన్నారు. మూడో లైన్ లో ట్రయల్ రన్ పనులను ఆయన పరిశీలించారు. మిగిలిన పనులు అధికారులు వేగవంతం చేయాలని, గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సీఈ ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ సీఈ భార్గవ్ కృష్ణ సజ్జా, ఈఈ ద్రోణాచారి, బెల్లంపల్లి ఎస్ఎస్ఈపిడబ్ల్యూ నరేష్, ఎస్ఎస్ఈడబ్ల్యూ ఓం ప్రకాష్, మూడో రైల్వే లైన్ కాంట్రాక్టర్ వై. రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# సిపిఆర్ పై డాక్టర్ సద్దాంచే అవగాహన

**నవంబర్ 28 సూర్య మేజర్ న్యూస్.**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిపిఆర్ పై స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం డాక్టర్ సద్దాం అవగాహన కల్పించారు. సి పి ఆర్ అంటే గుండె కొట్టుకోవడం ఆగినప్పుడు లేదా శ్వాస తీసుకోనప్పుడుచేసే అత్యవసర




ప్రాణాలను రక్షించే పక్రియను సిపిఆర్ అంటారని డాక్టర్ సద్దాం తెలిపారు. దీనినే గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం అని కూడా అంటారని తెలియజేశారు. ముఖ్యంగా ప్రమాదవశాత్తు వ్యక్తులు ఆకస్మిక స్థితిలో ఉన్నప్పుడు లేదా షాక్కు గురైనప్పుడు గురైన వ్యక్తిని ఏ విధంగా రక్షించాలో విద్యార్థులకు ప్రయోగాత్మకంగా సిపిఆర్ గురించి వివరించారు. సిపిఆర్ చేయడం వలన ఒక వ్యక్తి జీవితాన్ని నిలబెట్టడం జరుగుతుందని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు అత్యవసర పరిస్థితిలో ఈ సి పి ఆర్ జె సి ఆపదలో ఉన్న వారిని కాపాడాలని డాక్టర్ సద్దాం సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ యం. స్వామి, ఆరోగ్య కళాశాల నోడల్ ఆఫీసర్ ఉపేందర్ రెడ్డి, హెచ్ ఆర్ ఓ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ సంతోష్, హెల్త్ అసిస్టెంట్ హెల్త్ సాయన్న, విద్యార్థులు అధ్యాపకులు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శబరిమల పాదయాత్ర పూర్తి చేసుకున్న

# స్వామికి ఘన సన్మానం

**రామకృష్ణాపూర్, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ విజయగణపతి ఆలయంలో అయ్యప్ప దీక్షలో భాగంగా మాల ధరించి పాదయాత్ర ద్వారా యాత్రను పూర్తి చేసుకున్న రమేష్ కన్నా



స్వామిని ఆలయ అయ్యప్ప బృందం సభ్యులు ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. గత అక్టోబర్ నెలలో మాల ధరించి పాద యాత్రతో అయ్యప్ప స్వామిని దర్శించుకొని పట్టణానికి రావడం శుభకరమన్నారు. ఇప్పటికి ఆరుసార్లు పాదయాత్ర చేసిన రమేష్ కన్నా మరో 14 సార్లు యాత్రను దిగ్విజయం చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వాములు కుమార్ స్వామి, రమేష్ సదానందం, దేవేందర్ చారి, శ్రీధర్ రెడ్డి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

### నిర్మల్ జిల్లా డిసిసి ని కలిసిన

# టీపీసీసీ అధికార ప్రతినిధి నరేష్

**జన్నారం, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను శుక్రవారం టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి (ఫిషర్మెన్ కమిటీ) కల్లెడ నరేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, శు భాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ యువకులు, ఉత్సాహవంతులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు అదనంగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అధిష్టానం నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పట్టుదలతో పనిచేసిన వారికి కచ్చితంగా పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.



# నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## సిరికొండలో నామినేషన్ల కేంద్రం పరిశీలన

**సిరికొండ నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా అధికారులకు ఆదేశించారు. శుక్రవారం సిరికొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను పరిశీలించి రిటర్నింగ్ అధికారులకు సూచనలు జారీ చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద వార్డు వారీగా ఓటరు జాబితా, రిజర్వేషన్ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థి, ప్రతిపాదకులకు మాత్రమే అనుమతి



కల్పించాలని ఆదేశించారు. తన వెంట తహసీల్దార్ తుకారాం, ఎంపీడీవో ముహమ్మద్ రయీస్ ఉల్లా, పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాశ్, ఆర్ఓలు మరియు ఇతర సిబ్బంది ఉన్నారు.

### చెడ్వాయి మాజీ సర్పంచ్ సుజాత శ్రీనివాస్

# బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**పెంచికల్ పేట్ ,నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలం చేడ్వాయి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి రాజీనామా చేసి బీఆర్ఎస్



పార్టీ లో చేరారు. కోనేరు కోనప్ప నేతృత్వంలో పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోనప్ప కూడా పాల్గొని, తాము ఎల్లప్పుడూ మీతో ఉంటామని గట్టి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, సభ్యులు కూడా హాజరయ్యారు. అధికార పార్టీకి చేరికతో చెడ్వాయి ప్రాంతంలో పార్టీ వర్గాలు మరింతశక్తివంతమవుతాయని భావిస్తున్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఉద్యమ దృఢత్వం పెరుగుతూ ఉంది. ఈ ఈ కార్యక్రమంలో చౌదరి బండు, ఎస్కే బాబు, కొసరి శ్రీనివాస్, రామిళ్ల నరేష్ మరియు వెంకటేష్ పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ జన్మదిన వేడుకలు

**ముధోల్, సూర్య మేజర్ న్యూస్ :** ముధోల్ లోని కొత్త బస్టాండ్ వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ భోస్లే నారాయణ రావు పటేల్ 68వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భోస్లే గోపాల రావు కంటి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్నాథ్, ఆత్మ డైరెక్టర్ కిషన్ పాతంగే,సద్దాం,సోషల్ మీడి యా కన్వీనర్, నజీమ్ హైమద్,సేవ దళ్ ముధోల్ మండల అధ్యక్షులు అనిల్,నాయకులు రావుల శ్రీనివాస్, కిషన్ పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, అజీజ్,కాలీద్ పటేల్, భుజంగ్ రావు,పల్లె నాగేష్,దిగంబర్, సందూరి యాదవ్, శంకర్, మహేష్, పోషట్టి, సురేష్, సాయ రెడ్డి,సురేందర్ పాటు తదితరులున్నారు.



# పత్తి మద్దతు ధర రూ. 50 తగ్గింపు

**లక్షెట్టిపేట, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**

సీసీఐ నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా ఇటీవల మార్కెట్ కు వస్తున్నటువంటి పత్తి పింజా పొడవు తక్కువగా ఉన్న దృష్ట్యా పత్తి మద్దతు ధర రూ. 50 తగ్గినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రాజేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1 నుంచి బీబీఎంటీ రకము నుంచి బీబీఎస్పీఎల్ క్వింటాల్ కు ధర రూ. 8060 చొప్పున కొనుగోలు చేయాలని సీసీఐ నుంచి ఉన్నతాధికారులు లేఖలో పేర్కొనడంతో క్వింటాల్ కు రూ.50 చొప్పున ధర తగ్గినట్లు వివరించారు. ల్యాబ్ పరీక్షల ఫలితాలు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి కొనుగోలు ప్రక్రియలో పత్తి రైతులు సెంటర్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

### పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

# అర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ

**బెల్లంపల్లి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణంలోని కాంట,అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమం జిల్లా ఇన్చార్జి దాగం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన దాగం శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ నాగుల కిరణ్




బాబు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు. జిల్లా ఇంచార్జి దాగం శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే తన కోసం కాకుండా సమాజం కోసం, సమాజ శ్రేయస్సు కోసం తన సర్వస్వం ధారపోశాడన్నారు, వారి ఆశయ సాధనకై మనమంతా ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. వారి ఆశయ సాధనకై నిక్కచ్చిగా కృషి చేస్తున్నది బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే అన్నారు. బీసీ రిజర్వేషన్స్ బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని, బిసి రిజర్వేషన్ కు ఆర్టికల్ నైన్త్ షెడ్యూల్ ద్వారా చట్టబద్ధత కల్పించాలన్నారు దాగం శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి నాగుల కిరణ్ బాబు, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, మందమర్రి మండలం అధ్యక్షులు రహీం బాబా, బెల్లంపల్లి పట్టణ నాయకులు తాటిపెల్లి అభిలాష్, అంగూరి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

# మహాత్మా జ్యోతిబాపూలే

**నిర్మల్ ,నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి బాపూలే. శుక్రవారం పూలే వర్ధంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలో నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంఘం సభ్యులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణంరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా బిసి ప్రజలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడే జ్యోతిబాపూలేకి నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్లు కత్రోజు.అశోక్ చారి, సిరికొండ.రమేష్ , జింక.లక్ష్మీ నారాయణ, పండరినాథ్, కొత్తూరి.కిషన్ అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com




## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### -కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్

**తిర్యాణి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే దిశగా పయనించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఆయన అన్నారు. మండల కేంద్రంలోని వారి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో, కౌటగాం గ్రామ పంచాయతీకి చెందిన బిఆర్ఎస్



పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు . పంద్రం నాగేష్, రాయిశిడం గణపతి, టేకం అంబారావు, మర్స్ కోల, బొజ్జిరావు, తుమరం చిన్ను, మెస్రం చిన్ను, పంద్రం ఓనిక్ రావ్, టేకం భగవంతురావు, వెడ్మ పత్తుబాయి, కాట్లే మంజుల, పరచకి సూరిబాయి, టెక్కం బారికరావు, టేకం గంగు, కాట్లే మధుకర్, కోవా బారికరావు సహా సుమారు 50 మంది నాయకులకు, కార్యకర్తలకు జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆరు గ్యారంటీ' పథకాలతో పాటు, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై వీరంతా కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షపాతి అని, నిరుపేదలకు, రైతులకు, మహిళలకు అండగా నిలిచే ఏకైక పార్టీ అని దేశంలో స్వాతంత్ర్యం తెచ్చి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించిన చరిత్ర కాంగ్రెస్ సొంతం. తెలంగాణలో కూడా నమ్మకమైన పాలన అందిస్తూ, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నవశకానికి నాంది పలికిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే స్థానిక సంస్థలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన పంద్రం నాగేష్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తమ గ్రామ పంచాయతీకి సరైన అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమ గ్రామ పంచాయతీని అభివృద్ధి చేస్తుందన్న బలమైన ఆశతో తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టం



చేశారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ అధ్యక్షులు ఆత్రం వినోద్, పేరుమండ్ల వెంకటేశం గౌడ్, బొల్లం శంకర్, ఆత్రం తెలంగాణరావు, సీడం మోతిరం, గేడం దేవదాస్, కనక జగన్నాథ్ రావు, యూత్ అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిగల అమర్, యూత్ మండల ఉపాధ్యక్షులు పులిశెట్టి రాజశేఖర్, బోగే రవి, బొజ్జ రవి, రంజిత్, గుర్రపు వెంకటేష్, చిత్తారి రాజేశం, గుర్రపు బాపు, పెరుమాండ్ల బాలేష్ గౌడ్, తీగల నరసయ్య, కోవా శంకర్, కరిగంటి బాపు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**మందమర్రి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

అసలే పేదరికం, ఆపై అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబానికి వైద్యచికిత్సలో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. పట్టణానికి చెందిన అంతడుగుల కవిత ఆరోగ్య సమస్యతో బాధపడుతూ, అత్యవసరంగా ఆపరేషన్ అవసరం ఉన్న పరిస్థితిలో ఉన్నారు. పేద కుటుంబానికి చెందిన వారు కావడంతో చికిత్స



ఖర్చులను భరించే స్థోమత లేక, స్థానికుల సహకారంతో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీని సంప్రదించారు. సమాచారాన్ని తెలుసుకున్న సొసైటీ సభ్యులు ముందుకు వచ్చి, మిట్టపల్లి సాయి తేజ జన్మదినాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు రూ 5,000 ఆర్థిక సహాయాన్ని సొసైటీ సభ్యులతో కలిసి శుక్రవారం కవిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్ లు మాట్లాడుతూ కవిత కుటుంబానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే మీ పరిసరాలలో ఎవరికైనా సమస్యలు ఉన్నట్టయితే ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ కి తెలియజేస్తే, సాధ్యమైనంత సహాయం అందించడానికి కచ్చితంగా ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి జావిద్ పాషా, చరణ్, సుందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలపై బిజెపి సమీక్ష

**నెన్నెల నవంబర్ 28 సూర్య మెజర్ న్యూస్**

మండల కేంద్రంలో రానున్న పంచాయతీ ఎన్నికలపై బాజాప మండల




అధ్యక్షుడు అంగలి శేఖర్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఎన్నికల ప్రభారి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట క్రిష్ణ ,పానుగంటి మధు, పాల్గొన్నారు. సమావేశంలో గ్రామ సర్పంచి అభ్యర్థుల వివరాలు సేకరించి జిల్లా మరియు రాష్ట్ర పార్టీకి పంపించడం జరిగిందన్నారు. దేశానికి గ్రామం మే వెన్నుముక లాంటిదని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ గ్రామానికి గ్రామ అభివృద్ధికి కావలసిన మౌలిక వసతులు రోడ్లు, స్ట్రీట్ లైట్స్ మరియు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపికి కృషి చేయాలన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడులా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### దళారుల ఆటలు సాగవు

## తిర్యానీ తాసిల్దార్ శ్రీనివాస్

**తిర్యాణి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

మారుమూల గిరిజన ప్రాంతమైన తిర్యాని మండలంలో ట్రేడ్ లైసెన్స్ లేకుండా రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేస్తూ దళారి వ్యవస్థను




ప్రోత్సహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ ఆర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ మండలంలోని రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా ఆన్లైన్లో తమ పత్తి పంటను నమోదు చేసుకొని నేరుగా సీసీఐ లోనే అమ్మాలని కోరారు. మధ్యలో ఉండే



దళారుల చేతిలో పత్తి పంటను పెట్టి మోసపోవద్దని సూచించారు. మండలంలో ఎక్కడైనా ట్రేడ్ లైసెన్స్ లేకుండా మధ్య వ్యక్తులు పత్తి రైతుల వద్ద నుంచి కొంటున్నారని తమ సమాచారం వస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు నేరుగా సిసిఐ లోనే అమ్మకాలు జరపాలని కోరారు. మండలంలో ఎక్కడైనా మధ్య వ్యక్తులు పత్తి కొనుగోలు చేస్తున్నారనిమీకు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాల్సిందిగా కోరారు.

## గ్రామానికి దూరంగా వైన్ షాప్ ఏర్పాటు చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 28,సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ మండలంలోని ఈస్గాం, నజ్రుల్ నగర్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న వైన్ షాపును గ్రామానికి 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మరియు గ్రామ మహిళలతో కలిసి శురవరం రోజున జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ ప్రతి వైన్స్ షాపు 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామ మహిళలతో కలిసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మరియు గ్రామ మహిళలు మాట్లాడుతూ ఇండ్ల మధ్యలో వైన్ షాపులను ఏర్పాటు చేయడం వల్ల మందు బాబుల వలన మహిళలకు మరియు విద్యార్థిని విద్యార్థులకు చాలా ఇబ్బందిగా కలిగించే విధంగా ఉందన్నారు సాయంత్రం పూట అటు నుండి నడవాలంటే భయంగా ఉందన్నారు. కావున ప్రతి గ్రామ పంచాయతీకి 500 మీటర్ల దూరంగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మరియు గ్రామ మహిళలు ఉన్నారు.

### ఏట మధుకర్ ఆత్మహత్య కేసులో

## నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్

**మంచిర్యాల టౌన్ , నవంబర్ 28,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా, వేమనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్య కేసులో నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిమాండ్ చేశారు.పోలీస్ యంత్రాంగం గతంలో అరెస్టు చేయడంలో జాప్యం కారణంగా,నిందితులు అరెస్టు కాకుండా,హైకోర్టు నుండి స్టే తెచ్చుకున్నారని, ఆ స్టే పై భాజపా న్యాయవాదులు హైకోర్టులో బలంగా వాదనలు వినిపించడంతో హైకోర్టు నేడు స్టే వెకేట్ చేసిందని తెలిపారు. దీనితో ఏట మధుకర్ మరణానికి కారణం అయినా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడానికి మార్గం సుగమం అయిందని అన్నారు.కనీసం ఇప్పుడైనా పోలీసులు వారిని అరెస్టు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. గతంలో నిందితులను శిక్షిస్తామని హామీ ఇచ్చిన బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్,ఆ నిందితులతో అధికారిక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. చాప పిల్లల పంపిణీ, చీరల పంపిణీ కార్యక్రమం లాంటి అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిందితులకు బాసటగా నిలుస్తున్నారని అన్నారు. ఇది సరైన పద్ధతి కాదని,వినోద్ ఇప్పటికైనా నిందితులను శిక్షించడానికి సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, సీనియర్ నాయకులు పానుగంటి మధు, మోటపలుకుల తిరుపతి, కాసెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




### పెంచికల్ పేట్ మండల సర్పంచ్ ఎన్నికల

## రిటర్నింగ్ అధికారుల నియామకం

**పెంచికల్ పేట్,నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలం సర్పంచుల ఎన్నికల సందర్భంగా పెంచికల్ పేట్ మండలం ఆయా గ్రామ పంచాయతీల నాలుగు క్లస్టర్లకు రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగింది. (1)ఎల్కపల్లి క్లస్టర్ జిపి లకు పీవీ




క్రిష్ణ రావు, కె శ్రీనివాస్‌బీ (2)లోడిపల్లి క్లస్టర్ జిపి లకు సిహెచ్ శ్రీనివాస్, ఎన్ లక్ష్మి నారాయణబీ (3)చెడ్వాయి క్లస్టర్ జిపి లకు ఎం. శ్రీశైలం, జె. మనోహర్‌బీ (4)కమ్మరగాం క్లస్టర్ జిపి లకు జె. దేవాజీ, పి బాపూరావు తో పాటు పి. చంద్రశేఖర్, ఎస్. ఇందురావు లను రిటర్నింగ్ అధికారులుగా నియమించారు. ఈ నియామకాలను అధికారికంగా అందజేసి ప్రధాన ఎలక్షన్ నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నియామకాలతో పెంచికల్ పేట్ మండలం సర్పంచుల ఎన్నికలు విజయవంతంగా జరగనున్నట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
శనివారం 29 నవంబర్ 2025

# ఘనంగా పూలే వర్ధంతి

**కాగజ్‌నగర్, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**

సమాజ సంస్కరణ, సమాన హక్కులు, విద్యా హక్కు స్థాపన కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్‌లో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతి కుమారి, జిల్లా కార్యదర్శులు జుట్టు మహిపాల్, రాజ కమలాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ... మహాత్మా పూలే భారత సమాజానికి కొత్త దిశానిర్దేశం చేసిన మహోన్నత విద్యా




దార్శనికుడని పేర్కొన్నారు. కులధర్మాల ఏకాధిపత్యాన్ని సవాలు చేస్తూ, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా ముందుకు సాగిన తొలి సామాజిక విప్లవకారుడిగా నిలిచారని అన్నారు. ముఖ్యంగా బాలికలకు విద్య హక్కును అందించి మొదటి బాలికల పాఠశాల స్థాపించడం ద్వారా దేశంలో విద్యా జగత్తులో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. విద్య లేకుండా విముక్తి సాధ్యం కాదనే స్పష్టమైన సందేశం ఇచ్చిన పూలే ఆలోచనలు నేటి తరానికి అత్యంత అవసరమని తెలిపారు. అసమానత, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి పౌరుడు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్య అందరికీ అందాలి%% సమాన హక్కులు కలగాలి–స్వాభిమానం కలిగిన సమాజమే నిజమైన అభివృద్ధి అనే పూలే ఆశయాల బాటలో మా ఫెడరేషన్ పోరాటం కొనసాగిస్తుందని వారు తెలిపారు. తెలంగాణలో ప్రతి పిల్లవాడూ చదువుతో ఎదగేలా, వివక్షలు లేని సమాజ నిర్మాణం కోసం పూలే చూపిన దారిలోనే ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణలో ఉపాధ్యాయ సంఘం పోరాటం మరింత బలంగా కొనసాగుతుందని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తి సమాజానికి జ్ఞానదీపంగా వెలిగిపోతూ, సమాజ మార్పుకు దారిచూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుందిళ్ల రమేష్, రంజిత్ రాజ్, సమత కుమారి, సుధా.. న్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం

**దస్తురాబాద్, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల పెర్కపల్లిలో మహాత్మ జ్యోతిరావ్ పూలే 135వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుంగూరి వెంకట్రాజం మాట్లాడుతూ పూలే త్యాగాలను, సమాజానికి చేసిన





సేవలను గుర్తు చేసారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రాధిక మరియు పిల్లలు పాల్గొన్నారు.

### శబరిమల పాదయాత్ర పూర్తి చేసుకున్న

# స్వామికి ఘన సన్మానం

**రామకృష్ణాపూర్, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ విజయగణపతి ఆలయంలో అయ్యప్ప దీక్షలో భాగంగా మాల ధరించి పాదయాత్ర ద్వారా యాత్రను పూర్తి చేసుకున్న రమేష్ కన్నా స్వామిని ఆలయ అయ్యప్ప బృందం సభ్యులు ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. గత అక్టోబర్ నెలలో మాల ధరించి పాద యాత్రతో అయ్యప్ప స్వామిని దర్శించుకొని పట్టణానికి రావడం శుభకరమన్నారు. ఇప్పటికి ఆరుసార్లు పాదయాత్ర చేసిన రమేష్ కన్నా మరో 14 సార్లు యాత్రను దిగ్విజయం చేయాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో స్వాములు కుమార్ స్వామి, రమేష్ సదానందం, దేవేందర్ చారి, శ్రీధర్ రెడ్డి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



### బీసీ రాజ్యాధికారానికి పూలే సిద్ధాంతమే మార్గం

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

## జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి వేడుకలు

**మందమర్రి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

సమాజంలో సమానత్వం, విద్య, మహిళా సాధికారత, అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా వారి సేవలు స్మరిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం




పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి పాఠశాల ముందర గల అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం జ్యోతిరావు పూలే చిత్రపటానికి బీసీ సంఘం నాయకులు పూలమాలలు వేసి గణంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ 18వ శతాబ్దంలోనే అణగారిన వర్గాల విద్య, సామాజిక న్యాయం కోసం పోరాడి భారత చరిత్రకు కొత్త దారితీసిన మహోన్నతుడే మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని భావించిన వ్యక్తి పూలే అని అన్నారు. ఆయన బ్రాహ్మణ అగ్రకులాలపై చేసిన పోరాటం బిసి కులాలు ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని బిసి రిజర్వేషన్ల కోసం అలుపెరగని పోరాటం చేయాలని, బీసీ రాజ్యాధికారానికి పూలే సిద్ధాంతమే సరైన మార్గమని అన్నారు. మహిళా విద్యకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మహిళోద్ధరణకు కృషి చేసిన మహౌన్నత వ్యక్తి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నేతలు పేర్కొన్నారు. సామాజిక కార్యకర్తగా పూలే చేసిన సేవలు ఆదర్శప్రాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మందమర్రి పట్టణ కమిటీ సభ్యులు, పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ లో జీసీసీ సొసైటీ సర్వసభ్య సమావేశం

**కాగజ్నగర్, వంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

శుక్రవారం నాడు సిర్పూర్ కాగజ్ నగర్ జీసీసీ సొసైటీ (గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ) సర్వ సభ్య సమావేశాన్ని గిరిజన సహకార




సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ మరియు సొసైటీ చైర్మన్ గుడిమళ్ల సందీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికను సంబంధిత మేనేజర్ మనోహర్ చదివి వినిపించారు. ఈ సమావేశం లో పాల్గొన్న సభ్యులు జీసీసీ తరుపున మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న డీఆర్ డిపో లను బలోపేతం చేసి, బియ్యం తో పాటు ఇతర నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకే ప్రజలకు అందించేలా కృషి చేయాలనీ, అవసరమైన చోట కొత్త భవనాలు నిర్మించాలని, ధాన్యం, కందులు, మొక్క జొన్న, సొయా వంటి పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అవసరమైన చోట గోడౌన్ లు రిపైర్స్ చేయాలనీ, వాటికీ సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అనుమతి తీస్కొని, పనులు ప్రారంభించాలని తీర్మానించారు. జీసీసీ కి సంబంధించిన ఆస్తులని, భూములను కాపాడటానికి రక్షణ చర్యలు తీసుకోవటానికి తీర్మానించారు. జీసీసీ సంస్థ అభివృద్ధి పథం లో పయనించాలని, సిబ్బంది అందరు కలిసి కృషి చేయాలనీ ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సిబ్బందికి సూచించారు. తదుపరి కాగజ్ నగర్ లోని జీసీసీ పెట్రోల్ బంక్ పరిశీలించి, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ మేనేజర్ సిడం మనోహర్, అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ హేమలత, సిబ్బంది చందు, ప్రదీప్, కిష్టు, సత్యం, ప్రవీణ్, సొసైటీ సేల్స్ మెన్, అధికార, అనధికార డైరెక్టర్లు పాల్గొన్నారు.

## శ్రీనిధి చిట్స్, లయన్స్‌క్లబ్ వారియర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం శ్రీనిధి చిట్స్, లయన్స్‌క్లబ్ వారియర్స్ అద్వర్యంలో రక్తదాన శిబిరాన్ని శ్రీనిధి చిట్స్ నిర్మల్ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్స్ మేనేజర్ నాచం సతీష్ మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన ఎంతోమంది ఇబ్బందులకు గురైతున్నారని, అలా జరుగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ సేవాదృక్పధంతో రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఇలాంటి రక్తదాన శిబిరాల వల్ల ఆపదలో ఉన్నవారికి కొంతవరకైనా మేలు జరుగుతుందన్నారు. ఈ రక్త దాన శిబిరంలో 18 మంది సభ్యులు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు సుమిత్, ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి నాగరాజు, ల్యాబ్ టెక్నీషియన్ వెంకట్, శ్రీనిధి చిట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### వరి కొయ్యలను భూమిలోనే కలియ దున్నాలి

# చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్

**మందమర్రి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**

పంట కోసిన వెంటనే కొయ్యలను కాల్చకుండా పొలంలోనే వదిలి వరి కొయ్యలను భూమిలోనే కలియదున్నడం ద్వారా నేల సారవంతంగా మారడంతో పాటు పర్యావరణానికి హాని తప్పుతుందని చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్ రైతులకు సూచించారు. మండలంలోని సారంగపల్లి వరి కొనుగోలు కేంద్రం వద్ద శుక్రవారం రైతులతో నిర్వహించిన సమావేశంలో చెన్నూరు ఏడిఏ బానోతు ప్రసాద్ వరి కోయ్యలను కాలిస్తే కలిగే ముప్పు, పరిణామాల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతల అనంతరం వరి కోయ్యలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని తద్వారా భూమిలో సేంద్రియ కర్బనము పెరగడమే కాకుండా భూమి సారాన్ని పెంచు వివిధ



రకాల సూక్ష్మజీవుల సంఖ్య పెరగడంతో పాటు వాటి చర్యల ద్వారా భూసారం బాగుపడి మంచి పంటనిచ్చు భూమిగా మారుతుందని, భూమి గుల్లగా మారి పంటలకు బలమైన వేరు వ్యవస్థ ఏర్పడుటకు దోహదపడుతుందని తద్వారా మేలైన దిగుబడులు పంటలలో పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా నేల పై పొరలు గట్టిపడుట, నిర్జీవంగా మారుట వంటి చర్యలను తగ్గించుకోవచ్చునని అదేవిధంగా భూమికి నీటిని నిలువ ఉంచుకొనుట ద్వారా పట్టి ఉంచుకునే గుణం పెరుగుతుందని అవగాహన కల్పించారు. భూసారం పెరగడం వలన నాణ్యమైన పంటలు పొందడమే కాకుండా పంటకు వివిధ చీడపీడలను తట్టుకొను శక్తి పెరుగుతుందని తద్వారా అధిక దిగుబడులతోపాటు అత్యంత నాణ్యమైన పంటలను పొందవచ్చునని తెలిపారు. వరి కొయ్యలను కాల్చుట ద్వారా భూతాపం పెరిగి భూమిలో సూక్ష్మజీవుల చర్యలు తగ్గి భూసారం తగ్గడమే కాకుండా ముఖ్యంగా వాతావరణంలో కార్బన్ ఉద్గారాలు విడుదలవడం కారణంగా వాతావరణము కలుషితం అవడమే కాకుండా ఓజోన్ పొరను దెబ్బతీయడం ద్వారా అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమికి చేరుట ద్వారా పంటలకు మాత్రమే కాకుండా పశువులు, మానవులకు కూడా శ్వాస సంబంధ, చర్మ సంబంధ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వరి కోతల అనంతరం కొయ్యలను కాల్చకుండా నాణ్యమైన ఎరువుగా మార్చుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

స్వతి దినపత్రిక సూర్య www.suryaa.com



## తొలి విడతలో దాఖలైన నామినేషన్లు

**లక్సెట్టిపేట, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
మండలంలో తొలి విడతలో ఎన్నికలు జరిగే 18 గ్రామ పంచాయతీలు, 160 వార్డులకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఇందుకోసం 6 కేంద్రాలను అందుబాటులో ఉంచగా మండలంలో 60 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో సర్పంచ్ స్థానాలకు 24 మంది, వార్డులకు 36 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. మండలంలోని అంకత్ పల్లి లో సర్పంచ్ స్థానాలకు 02, వార్డులకు 05, బలరావుపేట సర్పంచ్ 02, వార్డులకు 04, ఎల్లారము సర్పంచ్ 02, దౌడేపల్లి సర్పంచ్ 01, గుళ్ళకోట సర్పంచ్ 04, జెండా వెంకటాపూర్ సర్పంచ్ 02, వార్డులకు 03, కొత్త కొమ్ముగూడెం సర్పంచ్ 01, వార్డులకు 01, పాత కొమ్ముగూడెం సర్పంచ్ 02, పోతపల్లి సర్పంచ్ 01, వార్డులకు 03, రంగపేట సర్పంచ్ 02, సూరారం సర్పంచ్ 01, వార్డులకు 07, తిమ్మాపూర్ సర్పంచ్ 02, వార్డులకు 06, వెంకట్రావుపేట సర్పంచ్ 02, వార్డులకు 06, 24, కొత్తూరు వార్డులకు 01 గా నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 29 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. 30న వీటి పరిశీలన ఉంటుంది. డిసెంబర్ 3 వరకు ఉపసంహరణ గడువు. అదేరోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు మధ్యాహ్నం ఓట్లు లెక్కించి వార్డు సభ్యులు, సర్పంచి ఫలితాలు వెల్లడిస్తారు.

## పట్టపగలే చోరీ

**కాగజ్నగర్, నవంబర్ 28,సూర్య మేజర్ న్యూస్:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 14



ద్వారకనగర్ లో చిలుక వీరమ్మ అనే రుద్ర మహిళ ఒంటరిగా ఉన్న సమయం చూసి శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో పట్టపగలే చోరీకి పాల్పడ్డ ఇద్దరు దుండగులు. ఇంట్లోకి చొరబడి వృద్ధురాలి మెడలో నుంచి రెండు తులాల బంగారం దొంగలించి పారిపోయిన దొంగలు. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్న కాగజ్ నగర్ టౌన్ పోలీసులు.

### పదవీ విరమణ చేయబోతున్న
## జడ్పీ సీఈవో గోవింద్ ను సన్మానించిన అధికారులు


**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**
ఈ నెలాఖరుతో పదవీ విరమణ చేయబోతున్న జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ ను పలువురు జిల్లా అధికారులు సన్మానించారు. శుక్రవారం



ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు జెడ్పి సీఈఓ కు శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందజేసారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, జెడ్పి సీఈవోగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం తన జీవితం మొత్తం కుటుంబ సభ్యులతో కలిసి, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, జిల్లా ఖజానా అధికారి సరోజ, సహా పలువురు జిల్లా అధికారులు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ నుండి బీజేపీ లో చేరిన
## మాజీ జడ్పీటీసీ భక్తు రాంచందర్
## మాజీ ఎంపీటీసీ భక్తు పార్వతి

**పెంచికల్ పేట్, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్**
పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఈ రోజు పట్టణానికి చెందిన మాజీ జడ్పీటీసీ భక్తు రాంచందర్, మాజీ ఎంపీటీసీ భక్తు పార్వతి బిఆర్ఎస్ పార్టీ నుంచి భారతీయ జనతా పార్టీలో చేరారు. వారిని సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు కండువా కప్పి పార్టీ వైపు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు నడుమ బిగించి పనిచేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, బోయిరే నానయ్య, ఘనపురం నాగేష్, జునగరి మధుకర్, పోషన్న, ప్రభాకర్, తెలిగే రాజన్న, సయిరే శ్రీనివాస్, కడంబా శ్రీనివాస్, దందేరా మహేష్, సాయి, బొట్టుపల్లి హరీష్, శేఖర్, శంకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



### బెల్లంపల్లి ఫ్రూట్ మర్చంట్
## అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక
### - అధ్యక్షునిగా మహమ్మద్ గౌస్ బాయ్

**బెల్లంపల్లి, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి పట్టణ ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల్లో 50 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు. వారు మహమ్మద్ గౌస్ భాయ్ ను అధ్యక్షునిగా, ఉపాధ్యక్షుడిగా షేక్ ఫైన్, కోశాధికారిగా మేడిపల్లి రమేష్,



ప్రధాన కార్యదర్శిగా అస్లాం మహమ్మద్ షేక్ బాబా, సహాయ కార్యదర్శిగా ఆసంపల్లి గోపి, న్యాయ సలహాదారుగా హైకోర్టు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ భాయ్ మాట్లాడుతూ ఫ్రూట్ మర్చంట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రోడ్డు విస్తరణలో షాపులు, తోపు బండ్లు కోల్పోయిన ఫ్రూట్ వ్యాపారులకు తగు స్థలాలు కేటాయించి పునరావాసం కల్పించాలని ఆయన కోరారు. తన నియామకానికి, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కృషి చేసిన ప్రతి సభ్యులకి గౌస్ కృతజ్ఞతలు తెలిపారు.

### ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు
## జ్యోతిరావు చిత్రపటానికి నివాళులు
## అర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

**జన్నారం, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**
బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం జన్నారంలో మండల బీసీ



సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల హక్కుల పోరాట సమితి నాయకులు కోడూరు చంద్రయ్య, కాసెట్టి లక్ష్మణ్, రాగుల శంకర్, కడార్ల నర్సయ్య, సుల్వ జనార్ధన్, ఆడెపు లక్ష్మీ నారాయణ, గుడ్ల రాజన్న, దాసరి రాజన్న, ఫజల్ ఖాన్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## జ్యోతిరావు పూలే ఆలోచనలే ఈ దేశానికి రక్షణ
## విముక్తి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్

**నిర్మల్ నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్.**
మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనలే ఈ దేశానికి రక్షణ, విముక్తి అని బీసీ



ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలేనే బీసీ ఎస్సీ ఎస్టీ ల ఆరాధ్య దైవం అని,ఆయన లేకుంటే ఇప్పటికీ ఈ దేశంలో చదువు,భూమి ఏమీ ప్రజాస్వామ్యం కాకపోయేవని పేర్కొన్నారు. విద్యావంతులు నమ్మకాలు వదిలి ఆయన చెప్పిన శాస్త్రీయ మార్గంపైపు పయనించాలన్నారు. అసలైన శివాజీ మహారాజ్ చరిత్రను ఈ లోకానికి అందించిన మహాత్ముడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ సుంకరి రాజు చారి సుంకేటపోశెట్టి బర్మ చిన్నయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 30న శ్రీరాంపూర్లో ఉద్యోగ క్రీడకారులు
## కళాకారుల ఆత్మీయ సమ్మేళణం
### - వాల్ పోస్టర్ బ్రోచర్ విడుదల చేసిన సీఎండీ బలరాం

**శ్రీరాంపూర్, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సిఈఆర్ క్లబ్బులో డిసెంబర్ 28న ఉద్యోగ క్రీడా కారులు, కళాకారులు, అధికారుల ఆత్మీయ సమేమళణం నిర్వహించనున్నారు. గురువారం సాయంత్రం ఆత్మీయ సమ్మేళనం కో ఆర్డినేటర్ గూడూరి యాదిరెడ్డి, రిటైర్డ్ డీవైజీఎం (పర్సనల్) ప్రేమ్కుమార్,



సీనియర్ క్రీడాకారుడు గోవర్ధన్లు హైదరాబాద్లో సీఎండీ బలరామ్, డైరెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆత్మీయ సమ్మేళణం వాల్ పోస్టర్ బ్రోచర్ను విడుదల చేశారు. ఈ నెల 30 న జరగవలసిన ఆత్మీయ సమ్మేళణం అనివార్యకారణాల వల్ల డిసెంబర్ 28కి వాయిదావేసి జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళణానికి శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారని, సింగరేణి సీఎండీ బలరామ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. క్రీడాకారులు, రిటైర్డ్ మెంట్ క్రీడాకారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్, కోఆర్డినేటర్లు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ జీ ఆదిరెడ్డి, కమిటి సభ్యులు మాట్లాడుతు ఈ నెల 30న కోలిండియా కబడ్డీ పోటీలు, డిసెంబర్ 8 నుంచి సేఫ్టీ వారోత్సవాలున్నందున ఆత్మీయ సమ్మేళణాన్ని డిసెంబర్ 28న జరుపుకోవడానికి కమిటి నిర్ణయించిందని తెలిపారు. 28 డిసెంబర్న జరిగే ఆత్మీయ సమ్మేళనంలో శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులు, రిటైర్డ్ జీఎంలు, అధికారులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నిర్మల్ జిల్లా డిసిసి ని కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి నరేష్

**జన్నారం, నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను శుక్రవారం టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి (ఫిషర్మెన్ కమిటీ) కల్లెడ నరేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ యువకులు, ఉత్సాహవంతులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు అదనంగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అధిష్టానం నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పట్టుదలతో పనిచేసిన వారికి కచ్చితంగా పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## ఆసిఫాబాద్ జీసీసీ సొసైటీ సర్వసభ్య సమావేశం

**ఆసిఫాబాద్ నవంబర్ 28, సూర్య మేజర్ న్యూస్ :**
ఆసిఫాబాద్ జీసీసీ సొసైటీ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఆసిఫాబాద్ జీసీసీ సొసైటీ (గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సొసైటీ) సర్వ సభ్య సమావేశాన్ని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ మరియు సొసైటీ చైర్మన్ గుడిమళ్ల సందీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. గత ఆరు నెలల్లో సాధించిన ప్రగతి నివేదికను వినిపించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు జీసీసీ తరుపున మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న డీఆర్ డిపోలను బలోపేతం చేసి, బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకే అందించేలా చేయాలనీ, అవసరమైన చోట కొత్త భవనాలు నిర్మించాలని,ధాన్యం,కందులు, మొక్క జొన్న, సొయా వంటి పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ తీర్మానించారు. జీసీసీకి సంబంధించిన ఆస్తులని,భూములను కాపాడటానికి రక్షణ చర్యలు తీసుకోవటానికి తీర్మానించారు. జీసీసీ సంస్థ అభివృద్ధి పథంలో పయనించాలని, సిబ్బంది అందరు కలిసి కృషి చేయాలనీ ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అకౌంటెంట్ సదాశశివ్, అటవీ శాఖ రేంజర్ గోవింద్ చంద్ సర్దార్,అసిస్టెంట్ రిజిస్ట్రార్లు శామ్యూల్ మాథ్యూస్, దయాకర్, సిబ్బంది సంతోష్,గంగారం,సొసైటీ సేల్స్ మెన్,అధికార,అనధికార డైరెక్టర్లు పాల్గొన్నారు.

